విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 28, జనవరి 2025

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-పామిడి: మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బోయ.రామాంనమ్మ (50) టిబి, క్షయా, ఆస్తమా వ్యాధి తీవ్రతను తాళలేక ఆదివారం రాత్రి పామిడి పట్టణం సమీపంలోని పెద్దమ్మ గుడి దగ్గర రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పదో తరగతి మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పదవ తరగతి విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఎస్టియు తన వంతు కృషి చేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నవయుగ లాడ్జ్ ఓనర్ నారాయణరెడ్డి, పారీ వేర్ యజమాని శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో ఎస్టియు ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల బి.యాలేరు హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్టియు ప్రధానోపాధ్యాయులు నరహరి గణిత ఉపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ ముఖ్యమైన ప్రశ్నలను రాష్ట్రంలోని అనుభవజ్ఞ నిపుణులతో మెటీరియల్ రూపొందించినట్లు చెప్పారు. సామాజిక సేవాలోనూ ఎస్టియు ముందుంటుందని చెప్పారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు వెక్టార్ కంట్రోల్ హైజిన్ మీద మూడో సచివాలయ ప్రజలకు సోమవారం పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, దిబ్బలను క్లీన్ చేసుకోవాలని తెలిపారు. మలేరియా, డెంగీ చికెన్‌గున్యా, టైఫాయిడ్ జ్వరాలపై అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. పీహెచ్‌సీ ల్యాబ్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సూచనలిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ వెంకట్ లక్ష్మమ్మ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యార్థులకు సెకండ్ ఫోర్త్ సెమిస్టర్లకు మాత్రమే కంప్యూటర్ అప్లికేషన్స్ బోధించడానికి అవసరమైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నమని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రఘు రామమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయువారు ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంటెక్ కంప్యూటర్స్ నందు 55 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. ఆయా సబ్జెక్టులలో సెట్, నెట్ క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ ధ్రువ పత్రాలతో ఈనెల 29న, బుధవారం కళాశాల కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సంప్రదించాలని ఆయన కోరారు.

సమస్యలు పరిష్కరించినప్పుడే గుర్తింపు : తహసీల్దార్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు అన్నారు. తహసీల్దార్ మునివేలకు ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, స్థానిక సిబ్బంది ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. కార్యాలయాలకు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించి న్యాయం చేస్తే గుర్తుంచుకుంటారని తెలిపారు మనకు కూడా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, సర్వేయర్ రవితేజ, ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వోలు నరసింహమూర్తి, సుజాత, నాగరాజ్ స్వామి, రామన్న, యుగంధర్, శృతి, సురేంద్ర పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిస్తే బహుమతులిస్తాం..

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని పూలచెర్ల గ్రామంలోని జెడ్పిహెచ్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఉత్తమ ఫలితాలు సాధిస్తే టీడీపీ నాయకులు గోపాలపురం బసవరాజు ఆధ్వర్యంలో బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. సోమవారం 500 మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందించారు. అనంతరం బసవరాజు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు ఇస్తారని ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నగేష్ రెడ్డి. గోపాల్, నటరాజ్ పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్ని మార్చింది...

విశాలాంధ్ర -నార్పల : వైఎస్ జగన్ ప్రభుత్వ అరాచక పాలనను తుడిచిపెట్టేందుకు ఆనాడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలను మార్చేసిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు అన్నారు. 97 అసెంబ్లీ నియోజకవర్గాలలో, 2097 గ్రామాలలో దాదాపు 226 రోజులు 3132 కిలోమీటర్లు ఈ యాత్ర సాగగా ఆ పాదయాత్రకు జగన్ ప్రభుత్వం ప్రతిచోటా అడ్డంకులు, అనేక ఇబ్బందులకు గురిచేశారని, మీటింగులకు కూడా అనుమతి ఇవ్వకుండా పోలీసులు ప్రతిచోటా అడ్డుకున్నారని చెప్పారు. అనంతరం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంలో అప్పటి వరకు నిరుత్సాహంలో ఉన్న పార్టీ కాడర్ రెట్టింపు ఉత్సాహంతో పనిచేశారని చెప్పారు. ఆనాడు ఆరాచకాలు చేసిన వారిపై నేడు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు
విలేకరులు కావలెను
అనంతపురం టౌన్,పుట్లూరు
ఎస్.కె యూనివర్శిటీ, యల్లనూరు
ఆత్మకూరు, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు
వజ్రకరూరు, విడపనకల్, గుమ్మగట్ట
కుందుర్పి, బ్రహ్మసముద్రం, కంబదూరు
రామకృష్ణా
విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం జిల్లా
సెల్ నెం. 94414 22722

లైనింగ్ పనులు ఆపాలని 4న ధర్నా

హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం : హంద్రీ నీవా లైనింగ్ పనులు ఆపి ఆయకట్టుకు నీరు అందించాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 4వ తేదీన హంద్రీ నీవా కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజగదీష్, ఇతర వామపక్ష పార్టీలు నాయకులతో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తెలిపారు.. సోమవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాకు వరప్రసాది హంద్రీనీవా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. వర్షాభావం వల్ల ఇక్కడి రైతులు వేరే ప్రాంతాలకు వలస పోతున్నారని, వలసల అడ్డుకట్టకు సాగునీరు సమృద్ధిగా ఇవ్వాలన్నారు. ప్రస్తుతం 30 లక్షల మందికి తాగునీరు ఇవ్వడానికి, మూడు లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పథకం నత్తనడక నడుస్తోంది అన్నారు. కాలువ వెడల్పు చేయకుండా పదివేల క్యూసెక్కుల నీరు ఏ విధంగా అందిస్తారని ప్రశ్నించారు. మల్యాల నుంచి 12 పంప్ సెట్లకు కాను పంప్ సెట్లు పనిచేస్తోందన్నారు. వెంటనే లైనింగ్ పనులు ఆపి ఆయకట్టు ద్వారా క్షణమే పిల్ల కాలవలు తవ్వి నీరందించాలని డిమాండ్ చేశారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. దాదాపు రూ.15,484 కోట్ల విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమవ్వడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప, జి.గోపాల్, నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కేశవరెడ్డిలు పాల్గొన్నారు.

గుంతకల్, తిరుపతి ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : అనంతపురంకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు అలాగే ఉద్యోగస్తులు, కూలి పని చేసుకునే వారు ప్యాసింజర్ రైలును రద్దు చేయడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని, గుంతకల్లు, తిరుపతి రైలును పునరుద్ధరించాలని వెంకట్‌నాయక్ అన్నారు స్థానిక రైల్వే ఏడిఆర్ఎం సుధాకర్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి వినోద్‌కుమార్, వెంకట్‌నాయక్ మాట్లాడుతూ గుంతకల్లు నుంచే గుల్యపాలెం, వెంకటంపల్లి, ఖాదర్పేట్ కల్లూరు గార్లదిన్నె, నుంచి అనంతపురం కళాశాలకు వస్తుంటారని, గుంతకల్ నుండి తిరుపతి ప్యాసింజర్ రైలును రద్దు చేసి కుంభమేళకు పంపారని, ప్రత్యామ్నాయంగా మరొక రైలును ఏర్పాటు చేయాలన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బి.రోహిత్ కుమార్ ,ఏఐఎస్ఎఫ్ ట్రెజరర్ వై రాజ్ కుమార్ ,ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ నమీర్ ,పట్టణ నాయకులు రాజు, రాజేష్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం అవ్వాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి 520 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నం రెండు గంటలలోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. అర్జీల పరిష్కారం మరింత వేగవంతం అవ్వాలన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించారన్నారు. 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను హార్టికల్చర్ డిడి, ఏపీఎమ్ఐపి పిడిలు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు కార్యక్రమానికి అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఉద్యాన శాఖ డైరెక్టర్ పాల్గొననున్నారని తెలిపారు. జేసీ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్రరెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ హాజరయ్యారు.

శింగనమలకు రహదారి ఏర్పాటు చేయరా?

విశాలాంధ్ర-శింగనమల: శింగనమలకు సిక్స్ వేనుండి రహదారి లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిన్నప్ప యాదవ్ టీడీపీ నాయకులు వెంకటేష్‌ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రోడ్డుపై చీపుర్లతో కసువు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన శింగనమలకు సిక్స్ వే నుండి రహదారి మార్గం లేక ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, స్వయాన కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించి, హైవే అధికారులతో చర్చించి, బస్సు సర్వీసులు మరవ కొమ్మన తిప్పమని, సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయమని, ఆదేశాలిచ్చినా హైవే అధికారులు, ఆర్టీసీ అధికారులు ఒకటి రెండు రోజులు మాత్రమే బస్సులు తిప్పి, మూడవరోజు మరవకొమ్మనబస్సులు తిప్పకుండా హైవే లోనే వెళుతున్నాయని,ప్రజలు ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, వెళ్లిపోతున్నారన్నారు. దీంతో వికలాంగులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, శివపురం పెద్దమ్మ గుడి దగ్గర నిత్యం రద్దీగా ఉంటుందని, అక్కడ బస్ స్టాప్‌ను ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం మెండుగా ఉన్నాయని, శింగనమల మరవకొమ్మన బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు యాదవ్, చేనేత సంఘం మండల కార్యదర్శి నేసేమధు, బయన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు,మొండిపోగుల ఎర్రి స్వామి, శంకర్, జడేజా, మసూద్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని అఖిలభారత రైతుకూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. స్థానిక కసాపురం రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేపట్టారు. కృష్ణ, రాయుడు మాట్లాడుతూ వీరందరూ చిన్నచిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిసున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు వీరికి ఇంటి స్థలాలిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అనంతరం ఆర్డీవోకు విన్నపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం కమిటీ నాయకులు జక్కన్న, ఆదినారాయణ, బాలాంజనేయులు, ఎస్.వల్లి, శేఖర్, సూర్య నారాయణ, డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పామిడి వైద్య సేవకునికి ప్రశంస

విశాలాంధ్ర-పామిడి : పామిడి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులను నిర్వహిస్తున్న క్రిష్టారెడ్డికి కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. క్రిష్టారెడ్డి శారీరకంగా వికలాంగుడైనా రోగులను సేవా దృక్పథంతో ఆదరించి ప్రశంశాపత్రం పొందడంపై సోమవారం వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు సన్మానం చేసి అభినందించారు. సూపరిం టెండెంట్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, కమలాధర్, హెడ్ నర్స్ శివకుమారి, వైద్య సిబ్బంది, కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మి దేవి, బాబు, కొట్టాల మల్లేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు పస్తులు ఉంటే... మీరు కూడా పస్తులు ఉంటారు

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులను పస్తులు ఉంచి ఇబ్బందులకు గురి చేస్తే మీరు కూడా పస్తులు ఉంటారని ఎమ్మెల్యే పరిటాల సునీత వార్డెన్లను హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి బీసీ వసతి గృహంలో గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులు ఆకలితో అలమటించిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో సోమవారం హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి సంఘటనపై తీవ్రంగా స్పందించారు. సౌకర్యాలను, విద్యార్థులుండే ప్రతి గదిని, టాయిలెట్స్, వంటశాలలను పరిశీలించారు. వార్డెన్ నారాయణస్వామి హాస్టల్‌కి సరిగా రాడని, పిల్లలకు వచ్చే బడ్జెట్‌ను సరిగా ఖర్చు చేయడం లేదన్న ఫిర్యాదులు చేశారు. త్రాగునీరు గొళ్లపల్లి నుంచి వస్తాయని.. స్నానానికి బాత్ రూమ్స్ సమస్య ఉందన్నారు. టాయిలెట్స్ లేకనిచ్చెన వేసుకొని కాంపౌండ్ బయటకు వెళ్తామని విద్యార్థులన్నారు. ఇంత నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై సస్పెన్షన్ వేటు వేశామన్నారు. వార్డెన్ మెనూ ప్రకారం టిఫిన్, భోజనం చేయించాలన్నారు. వార్డెన్ లేనప్పుడు మరొక వార్డెన్ ఇన్ ఛార్జిగా ఉండాలి.. లేదా పిల్లలకు ఎలాంటి సమస్య రాకుండా వంట వారితో సమన్వయం చేసుకోవా లన్నారు. వసతి గృహాన్ని చాలా చోట్ల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని రూ.40 లక్షలు ఖర్చవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు కోరామన్నారు. కలెక్టర్ తాత్కాలిక మరమ్మతులకు రూ.10లక్షల వరకు మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహంలో లైట్లు సరిగా పని చేయలేదని చూసి వెంటనే కొత్త లైట్స్ తెప్పించాలని స్థానిక మండల కన్వీనర్‌కు సూచించారు. తాజాగా చెన్నేకొత్తపల్లి ఎస్సీ బాలికల వసతి గృహం మరమ్మతులకు రూ.33.80 లక్షలు, ఎస్సీ బాలుర వసతి గృహానికి 32.40లక్షలతో భవనాల మరమ్మతులు చేపడతామన్నారు. ఇలాంటివి పునరావృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు అడ్డుకోండి

ఏపీ మహిళా సంఘం, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర-అనంతపురం : గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలను అడ్డుకోవాలని కోరుతూ అనంతపురం ఏపీ మహిళా ఎన్ఎఫ్ఐడబ్ల్యు సమాఖ్య, ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తూ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ... టిడిపి కూటమి ప్రభుత్వం తెచ్చిన నూతన మద్యం విధానం ద్వారా లాటరీ పద్ధతిలో ప్రయివేట్ వ్యక్తులు మద్యం షాపులను దక్కించుకుని గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్‌షాపుల ద్వారా మహిళలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్సైజ్‌శాఖ, పోలీసులు బెల్ట్‌షాపుల నిర్వాహకులపై మాత్రమే కేసు నమోదు చేస్తున్నారని,. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేసే దుకాణదారులపై ఇప్పటివరకు కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల బెల్ట్‌షాపు నడిపే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేయగా అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సారా స్థావరాలపై దాడులు చేస్తే సారా ఎక్కడి నుంచి వచ్చిందో, సారా తయారీకి బెల్లం ఎవరు సరఫరా చేస్తున్నారో తెలుసుకుని బెల్లం అమ్మకం దుకాణదారులపై కూడా కేసులు నమోదు చేసిన సంఘటనలు మండలంలో ఎక్కువగా ఉన్నాయన్నారు. బెల్టుషాపులు అక్రమంగా అమ్ముకుంటూ పట్టుపడితే, బెల్ట్ అమ్మడానికి మద్యం ఎవరు సరఫరా చేశారో తెలుసుకుని ఆ దుకాణదారులపై కేసు నమోదు చేసి లైసెన్స్‌లు రద్దు చేయాలన్నారు. విచ్చలవిడిగా జరుగుతున్న మద్యంపై నియంత్రణ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాంబాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ, ప్రసాదు, పద్మావతి, నగర గౌరవ అధ్యక్షురాలు కమ్మక్క, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మీదేవి, నగర ఉపాధ్యక్షులు యశోదమ్మ, కళ్యాణి, లలితమ్మ, సుధామని, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్

విశాలాంధ్ర-అనంతపురం: భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రాన్ని అందజేశారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఏమాత్రం పాత్రలేని ఆర్ఎస్ఎస్ విధానాలను అమలుచేస్తోం దన్నారు, బ్రిటీష్ ప్రభుత్వంలోనే పోరాటాలతో అనేక కార్మిక చట్టాలు సాధించుకుంటే ఇప్పటి బిజెపి ప్రభుత్వం సవరణలు చేసి లేబర్ కోడ్సు తేవడం సరైంది కాదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేవిధంగా మోడీ విధానాలు ఉన్నాయన్నారు. కనీస వేతనాలు లేవు అసంఘటిత కార్మికుల సంక్షేమం మరిచారన్నారు. రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలుచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,నగర అధ్యక్ష, కార్యదర్శులు దుర్గా ప్రసాద్, కృష్ణానాయక్, మున్సిపల్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, తిరుమలయ్య, ఎర్రప్ప, మెడికల్ యూనియన్ నాయకులు వెంకటేష్,రామాంజి పాల్గొన్నారు.

భారీ చోరీని ఛేదించే పనిలో పోలీసులు..!

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : అనంత పోలీసులు చోరీ కేసులో పురోగతి సాధించారు. నగరంలోని నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రూ.3.75 కోట్ల విలువ చేసే బంగారం, రూ.25 లక్షల నగదు అపహరణ కేసు కొలిక్కి వస్తున్నట్లు తెలుస్తోంది. ఇది అనంత చరిత్రలో అతిపెద్ద చోరీగా చెబుతున్నారు. నిందితుల కోసం వేట ఆరంభించిన పోలీసులు ఎట్టకేలకు మధ్యప్రదేశ్‌కు చెందిన భీల్ ముఠా ఈ చోరీకి తెగబడినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. రెండు రోజులు ముమ్మర గాలింపుల అనంతరం ఎట్టకేలకు ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకోగలిగారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చోరీలో మరో ముగ్గురు దొంగలు ఉన్నట్టు ప్రాథమికంగా సమాచారం. ఆదివారం తెల్లవారుజామున నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడి నుంచి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. మిగిలిన దొంగలతోనే అనంతపురంకు తిరిగి రావాలన్న లక్ష్యంతో రెండు బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ప్రధానంగా ఈ కేసులో 100 శాతం రికవరీ చూపించాలన్న ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు తీవ్ర కృషి చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రధాన పట్టణాల్లో ఈ ముఠా హల్చల్ చేసింది. పదుల సంఖ్యలో చోరీలకు తెగబడింది. ఓవైపు తెలంగాణ పోలీసులు చోరీలపై ఆరా తీస్తుండగానే అనంత పోలీసులు ఒక అడుగు ముందుకు వేసి పురోగతి సాధించారు.

యువగళం పాదయాత్రే టీడీపీని అధికారంలోకి తెచ్చింది

..ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్ని మార్చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు భారీ స్థాయిలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరాచక పాలనను అంతమొందించేందుకు యువగళం పాదయాత్ర ద్వారానే టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే.. అది నారా లోకేష్ వలనే అని వ్యాఖ్యానించారు. మా లాంటి యువకులకు అవకాశం ఇచ్చి.. గెలిపించింది కూడా నారా లోకేషేనన్నారు. ఆయన అప్పట్లో రాసిన రెడ్‌బుక్‌లో పేరున్న ప్రతి ఒక్కర్నీ చట్ట ప్రకారం శిక్షిస్తున్నారని. జైలుకు కూడా పంపుతున్నారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ పాల్గొన్నారు.

రక్తదాతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ గవర్నమెంట్ ఆఫ్ బ్లడ్ బ్యాంక్‌లో హైదరాబాద్ వాసి బ్లడ్, ప్లేట్స్, వైట్ బ్లడ్ సెల్స్, ప్లాస్మా,మొత్తం కలిపి 267సార్లు రక్తదానం చేసిన వ్యక్తి గోపరాజు శ్రీనివాసరావు 2025 నుండి తెలుగు రాష్ట్రాల్లో ప్రతినెల ప్రతి జిల్లా రక్త దాతలను కలవనున్నారు. ఈ రాష్ట్ర పర్యటనలో భాగంగా అత్యధిక రక్త దాతలు కలిగిన గుంతకల్ నుండి ప్రారంభించారు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో సోమవారం రెడ్‌డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోపరాజు శ్రీనివాస్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌డ్రాప్ ఫౌండర్ రహిమాన్,ప్రధాన కార్యదర్శి షఫీ, గౌరవ సలహాదారులు ఇస్మాయిల్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ..

విశాలాంధ్ర-గుత్తి: ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను దాతల సహకారంతో సోమవారం తొండపాడు, ఇసురాళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి జి ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు డేనియల్, మండల అధ్యక్షులు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవ రాజు, సీనియర్ నాయకులు హనుమన్న ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్టియు అన్ని సబ్జెక్టులలో చాప్టర్ వారీగా వెయిటేజ్ ప్రకారం ముఖ్యమైన ప్రశ్నలను రూపొందించమని తెలి పారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు దేవదత్తు, ఆంజనేయులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: అనంతపురం నారాయణ కళాశాలలో ఐదు రోజుల కిందట విద్యార్థి ఆత్మహత్య ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేష మహేంద్రా చంద్రశేఖర్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టరేట్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ కళాశాలలో ఎక్కడ కూడా కనీస వసతి సౌకర్యాలు కల్పించలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి నారా యణ కళాశాలపై చర్యలు తీసుకుని దమ్ములేదన్నారు. కూటమి ప్రభుత్వం మంత్రి నారాయ ణను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఐదు రోజుల నుంచి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవా లని ఆందోళన చేస్తున్న పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థి మృతి ఘటనకు మంత్రి నారాయణను బేషరతుగా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో విజయవాడ చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, అధ్యక్షుడు వీరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, పవన్ కుమార్ వివిధ మండల నాయకులు. ఏఎస్ఐఏ జిల్లా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు శివ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పోతుకుంట రోడ్డులో గల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కలెక్టర్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి సేవలు, వాటి ప్రగతి వివరాలను, రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా సేవలు ఏ విధంగా అందు తున్నాయి? మందులు పంపిణీ చేస్తున్నారా? అని రోగులను ఆరా తీశారు. తదుపరి ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి ఇప్పటిదాకా 21 మంది రోగులు డయాలసిస్ కోసం నమోదు చేసుకున్నారని ప్రస్తుతం 16 మందికి డయాలసిస్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ మెడికల్ ఆఫీసర్ అభిలాష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్.. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం యంత్రాలు భద్రపరిచే గోడౌను కలెక్టర్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన షీలను ఈవీఎంల రక్షణ భద్రత ఏర్పాట్లను ఎ క్షుణ్ణంగా పరిశీలించారూ. యత్నికర సంగం ఆదేశాల మేరకే ఎప్పటికప్పుడు ఈ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించి సమితి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నట్లు వారు తెలిపారు. పోలీస్ బందోబస్తు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమస్యలు ఈ తనిఖీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో నటరాజ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ చేతన్.. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంపై ఆరా తీశారు. ఇందులో పాటించాల్సిన నియమాలు అధికారులు జారీ చేయు స్పీకింగ్ ఆర్డర్స్ను కచ్చితంగా దరఖాసుదారునకు అందజేసి పక్కన అనేక్సెంట్ కూడా పొందపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్‌తో పాటు ఎమ్మార్వో నటరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఒకరు, పురుగుల మందు డబ్బాతో మరొకరు కలకలం

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఒకరు, పురుగుల మందు డబ్బాతో మరొకరు కలెక్టర్ వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని కలకలం సృష్టించారు. అక్కడే ఉన్న పోలీసులు పెట్రోల్ డబ్బాను స్వాధీనం చేసుకుని అతన్ని కాపాడారు. పరిగి మండలం గౌరనహల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ అనే వ్యక్తి.. నా భూమిని ఇద్దరు వ్యక్తులు ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారని న్యాయం చేయాలంటూ స్థానిక అధికారులను కోరినప్పటికీ పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా ధర్మవరానికి చెందిన వృద్ధ దంపతులకు పురుగుల మందు డబ్బా తీసుకొస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ముదిగుబ్బ మండలం ముక్తాపురం గ్రామంలో సాగులో ఉన్న నా భూమిని నా తమ్ముడు అతని కుమారులు ఆక్రమించారని, స్థానిక అధికారుల వద్దకు వెళ్లినా న్యాయం జరగలేదని పెద్దన్న అనే వృద్ధుడు వాపోయారు. నా తమ్ముడు అతని కుమారుడి నుంచి నాకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించి నా భూమి నాకు ఇప్పించాలని కోరారు.

ఎస్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో రవిచంద్ర కుమార్ సోమవారం ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పీఆర్సీ, డీఏ, ఐఆర్, పదవి విరమణ కాబోతున్న ఉపాధ్యాయులకు ప్రయోజనాలు అందేలా చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ను కోరుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి లు జయకృష్ణ ఉపాధ్యాయులు కరియప్ప, నరహరి, బంగారులింగ, కార్తీక్, ఆనంద్, భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు లైబ్రరీ సామాన్లు వితరణ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం లైబ్రరీకి అవసరమైన పుస్తకాలు పెట్టుకొనే ర్యాకులు, కుర్చీలు, బీరువాలు వితరణ చేశారు, చదువుకున్న పాఠశాలకు అందరూ కలిసికట్టుగా సేవా కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నామని భవిష్యత్ తరాల వారికి మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామని పూర్వపు విద్యార్థులు తెలిపారు,

ఈ సామాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జునకి అందజేశారు, పాఠశాలకు సహాయం చేసినందుకు ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్య గుట్టలో గల పరమపిత శ్రీ వెంకట రమణ చార్య గురువు ట్రస్ట్ వారి 13వ వార్షికోత్సవంను వ్యవస్థాపక అధ్యక్షులు యోగి ముక్తేశ్వరి మాతాజీ మోక్షి ముక్తేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారూ. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆర్టిసి బస్టాండ్ ముందు ఆవరణలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కొండారెడ్డి, డి2 సెక్షన్ అధికారి హాజరయ్యారు. అనంతరం యోగి ముక్తేశ్వరి మాతాజీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం చాలా విశేషం అన్నారు. 2000 మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ చారి, ఉప కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి నాగభూషణం పాల్గొన్నారు.

మంచి పుస్తకాలు... వ్యక్తిత్వ వికాస నేస్తాలు : ఎస్పీ

– ఎస్పీకి పుస్తకాలు అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్య సాయి : మంచి పుస్తకాలు... మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే గొప్ప నేస్తాలని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి. పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, ఉపాధ్యక్షుడు జయనందన్ రెడ్డి, కవి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ ఎస్పీని కలిసి సామాజిక, సాహిత్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రంగాల సమాచారాన్ని క్రోడీకరించి పుస్తకాలుగా ప్రచురించడం అభినందనీయం అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాకు కళ, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటకపరంగా గొప్ప నేపథ్యం ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల వేసవి విడిది పెనుకొండ గగన్ మహల్, బాబయ్య స్వామి దర్గా, ప్రజా కవి వేమన సమాధి, ఖాద్రి నృసింహుని ఆలయం, లేపాక్షి నంది విగ్రహం, తిమ్మమ్మమర్రి, భగవాన్ శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక, సేవలు తదితర విశేషాలపై మరిన్ని మంచి పుస్తకాలు రావాలన్నారు.

కామ్రేడ్ పరమేశ్వరరావు సేవలు ఎన్నటికీ మరువలేం

తృతీయ వర్ధంతి సభలో పలువురు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రథసారథి ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్‌జీఓ హోంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏపీటీయఫ్ సంఘాన్ని రాష్ట్రంలో మొనగాడు సంస్థగా నిలబెట్టడంలో విశేష కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయ సంపాదకులు నరేష్ కుమార్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాలప్ప మాట్లాడుతూ పరమేశ్వరరావు ఏపీటీయఫ్ ఉపాధ్యాయ రెండూ తన శ్వాస ధ్యాసగా జీవించాడని విలువలుతో కూడిన ఉద్యమాలను నిర్మించి కొనసాగించారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు చంద్ర మాట్లాడుతూ పరమేశ్వర రావు గారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బలరాముడు, రవీంద్ర రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు పూర్వ జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్ గౌడ్ వివిధ మండలాల బాధ్యులు వాసు శంకర నారాయణ ఈశ్వరయ్య శివానంద రాఘవేంద్ర నరసింహులు జగదీష్ నాగేంద్ర బాలయ్య శేషు జయరాం సీనియర్ నాయకులు మరియు వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీలో దుకాణాలకు టెండర్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో అనువైన దుకాణాలకు టెండర్లను నిర్వహించనున్నట్లు సోమవారం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెజ్, నాన్ వెజ్ హోటల్‌కు, ఫ్లెక్సీ ప్రింటర్స్ కు, కూల్ డ్రింక్ అండ్ బేకరీకు, మొబైల్ రిపేర్, కంప్యూటర్ రిపేర్, పైప్స్ గోడౌన్, ఎగ్జిబిజినెస్ సేల్స్, జిమ్ రెస్ట్ రూమ్ అండ్ స్టోరుములకు గదులు అద్దెకు కలవని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డిపో మేనేజర్ కార్యాలయంలో టెండర్ ఫారం విక్రయించడం జరుగుతుందని తెలిపారు. టెండర్ ఫారం ధర 885 రూపాయలు ఉంటుందని తెలిపారు. పూరించిన టెండర్ ఫారములు ఫిబ్రవరి 6వ తేదీ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం పుట్టపర్తిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు టెండర్ బాక్స్ వేయవలెనని తెలిపారు. తదుపరి ఇదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ బాక్స్ తెరవబడునని తెలిపారు.

వైసీపీ నుండి బీజేపీలోకి పలువురు చేరిక

- వైసిపి బిగ్ షాక్
- గత ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ప్రజలను ఇబ్బంది పెట్టి ఉంటే వారి తాటతీస్తామని హెచ్చరించిన బిజెపి నాయకులు హరీష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 10వ వార్డు కు చెందిన వైసీపీ నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, తనయుడు శాహిన్షావారి అనుచరులు కలసి బిజెపి పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జియమ్ శేఖర్,హరీష్ బాబు ,ఆధ్వర్యంలో బీజేపీలోకి పలువురు చేరారు.వారికి బిజెపి నాయకులు పార్టీ కండువా వేసి సాదరణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హరీష్ బాబు, సత్య సాయి జిల్లా బిజెపి ఇంచార్జ్ జియమ్ శేఖర్ మాట్లాడుతూ, ధర్మవరం శాసనసభ్య నియోజకవర్గంలో కూడా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది అని, అందులో భాగంగానే వైసీపీలో కీలక నేతగా ఉన్నటువంటి కృష్ణాపురం జమీర్ అహమ్మద్‌ను భారతీయ జనతా పార్టీలోకి సాదరణంగా ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు. అరచేతితో సూర్యుని ఆపగలమా? మరి చేరికలను ఆపగలరా? భారతీయ జనతా పార్టీ శాసనసభ్య నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి వ్యక్తులను నిజాయితీగా ఉన్నటువంటి వ్యక్తులను ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కోరుకునే ప్రతి వ్యక్తిని, ప్రతి నాయకుడిని భారతీయ జనతా పార్టీలోకి చేర్చుకుని తీరుతామని అని అన్నారు అదేవిధంగా గత ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ప్రజలను ఇబ్బంది పెట్టి ఉంటే అరాచకం చేసి ఉంటే, అటువంటివారిని తాటతీస్తామని హెచ్చరించారు.

కలెక్టర్ నుంచి అవార్డు స్వీకరించిన జైన్ పాఠశాల విద్యార్థిని కీర్తన

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి టౌన్ బేరిపల్లి లోని జైన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థిని కీర్తన జిల్లా కలెక్టర్ టి.యన్. చేతన్ చేతుల మీద అవార్డు, ప్రశంసా పత్రం స్వకరించింది. జైన్ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని అక్టోబర్ నెలలో సీబీఎస్ఈ వారు ఆన్లైన్లో నిర్వహించిన "వీర గాథ 4.0 " జాతీయస్థాయి పెయింటింగ్ పోటీలలో పాల్గొని పెయింటింగ్ ను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగింది. ఈ పోటీలలో జైన్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కీర్తన కు "ఉత్తమ "అవార్డును కైవం చేస్తుంది ఈ అవార్డు ను రిపబ్లిక్ డే రోజు కలెక్టర్ చేతన్ వారి చేతుల మీదుగా మెడల్, ప్రశంస పత్రాన్ని కీర్తనకు అందించడం జరిగింది.

విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయగుప్త ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

కార్పెంటర్ కుటుంబానికి అండగా..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణానికి చెందిన కార్పెంటర్ ఖాజా అనే వ్యక్తి అనారోగ్యం మృతి చెందగా.. ఆయన కుటుంబానికి శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ అసోషియేషన్ అండగా నిలిచింది. అసోషియేషన్ ముఖ్య నాయకులంతా కలసి ఖాజాకు ఘనంగా నివాళలర్పించారు. అనంతరం ఖాజా సతీమణిని కలిసి ఆర్థిక సాయం అందజేశారు. అధైర్య పడవద్దని భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కార్పెంటర్స్ అసోషియేషన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివ, గౌరవాధ్యక్షులు శంకర, కౌన్సిలర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ఖాజా మృతి చెందడం బాధాకరమన్నారు. భవిష్యత్‌లో ఏ కార్పెంటర్‌కి కష్టం వచ్చినా.. అసోషియేషన్ అండగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు ఉండాలన్నారు. అసోషియేషన్ కు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో భవన నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, లోకేష్, నారాయణస్వామి, నంజుండా చారి, నాగరాజు, బాబావలి, సారుక్, సూరి పాల్గొన్నారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు: పట్టపగలే చైన్ స్నాచర్స్ బరితెగించారు. దుకాణంలో వ్యాపారం చేస్తున్న భార్గవి అనే మహిళ మెడలో ఉన్న బంగారం గొలుసును ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు గొలుసు లాకెళ్లిపోయారు. బాధితురాలు భార్గవి తెలిపిన వివరాలు.. సోమవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో కదిరి-హిందూపురం ప్రధాన రహదారి పక్కన రెయిన్‌బో హాల్ సమీపంలో దుకాణం నడుపుతున్న భార్గవి వాటర్ బాటిల్ కోసం వచ్చిన యువకునికి నీరు అందిస్తుండగా మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కునేందుకు ప్రయత్నించాడు...అయితే గొలుసును గట్టిగా పట్టుకోవడంతో సగానికి తెగిన చైను తీసుకొని.. అప్పటికే ద్విచక్ర వాహనంలో సిద్ధంగా ఉన్న మరో యువకునితో కలిసి మహమ్మదాబాద్ క్రాసింగ్ నుంచి పరారయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి దొంగలను పట్టుకునేందుకు తగిన చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: స్థానిక బుక్కపట్నం రోడ్డులోనే అక్కమ్మ గారి కొండ మలుపు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. కొత్తచెరువు నుండి స్కూటీ ద్విచక్ర వాహనంలో బోయ మస్తాన్ బుక్కపట్నం వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో తలకు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆయన్ను మెరుగైన చికిత్స కోసం అనంతపురపు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ ఇందిరా, తెలిపారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకున్న అధికారులు

విశాలాంధ్ర-రొళ్ల : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప మరియు మండల సర్వేయర్ కిరణ్ కు 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డుకు ఎంపికై ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటినుంచి తమ విధి నిర్వహణపై మరింత బాధ్యత పెంచిందని వారు పేర్కొన్నారు.ఉన్నత అధికారులకు ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంచార్జ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి సన్మానం

విశాలాంధ్ర-అమరాపురం: మడకశిర నియోజకవర్గం గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్ నాయక్ కు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డునుజిల్లాస్థాయిఅధికారుల చేతుల ద్వారా స్వీకరించారు. అమరాపురం మండల హౌసింగ్ అధికారిత్రిశూల్, వర్క ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్ అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానం చేశారు. ఇలాంటి అవార్డులను మరెన్నో భవిష్యత్తులో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర-అగళి : స్థానిక పోలీస్ స్టేషన్ను మడకశిర సీఐ రాజ్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ వీరేష్‌ని తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలపై నిఘా ఉంచాలన్నారు. ఎస్సై శ్రీరాములు బషీర్ జమేదార్ సూర్యప్రకాష్ కానిస్టేబుల్ శివకుమార్ రాజన్న ఉన్నారు. అనంతరం ఎస్సై వీరేష్ ఆధ్వర్యంలో ఏఎస్ఐలు వాహనాలు తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీరాములు జమేదార్ సూర్యప్రకాష్ కానిస్టేబుల్ శివకుమార్ రాజన్న తదితరులు ఉన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గొట్లూరు గ్రామ అనాథాశ్రమంలో ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా సోమవారం ఎలక్ట్రీషియన్ కమిటీ వారు అక్కడి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం తమ యూనియన్ తరపున ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా అన్నదానం చేయడం మాకెంతో సంతోషంగా ఉందని నిర్వాహకుడు రాము తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతేకాకుండా ముస్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాముడు, కొండప్ప, రవి, రాజా, పెద్దన్న, ఎల్లప్ప ,నాగరాజు, రామాంజి, మస్తాన్ ,పోతులయ్య, బాలయ్య పాల్గొన్నారు.

పురస్కారం అందుకున్న కానిస్టేబుళ్లకు అభినందన

విశాలాంధ్ర-తనకల్లు : తనకల్లు నల్లచెరువు మండలాల స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనపరిచినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ టీఎస్ చేతన్ ఎస్పీ రత్నల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మండలాలలో శాంతిభద్రతల పరిరక్షణ,సిబ్బందితో కలిసి సమిష్టిగా పనిచేయడంలో ప్రతిభ కనబరచడంతో అవార్డు దక్కింది. పలువురు అభినందనలు తెలిపారు. ఇలాగేఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామ శివారులో ఒక్కసారిగా అగ్ని మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది వ్యాపిస్తున్న మంటలను అదుపు చేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

28న వైద్య బృందం రాక



విశాలాంధ్ర-అమడగూరు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్ర, పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పొందుతున్న మొత్తం 125 మంది లబ్ధిదారులకు ఆరోగ్య పరిస్థితులు, వారి హెల్త్ సర్టిఫికెట్లను పునః పరిశీలించడానికి వైద్యుల బృందం జనవరి 28న మహమ్మదాబాద్, పూలకుంట్లపల్లి, తుమ్మల, 29న అమడగూరు, సీకిరేవులపల్లి, చిన్నగానిపల్లి, గుండు వారి పల్లి, జెకె పల్లి, కసముద్రం గ్రామాలలో పెన్షన్ల తనిఖీ నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారి మునెప్ప తెలిపారు. పెన్షన్‌దారులు తప్పకుండా వైద్య బృందానికి సహకరించాలని తెలియజేశారు. పెన్షన్ లబ్ధిదారులకు ముందుగా తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ, విద్యా సహాయకులు ఆదేశించారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం : మండలంలోని వసంతపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పశు వైద్య శిబిరం నిర్వహణలో విశేష స్పందన వచ్చిందని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, పశువైద్యాధికారి డాక్టర్ శేఖర్ తెలిపారు. సోమవారం శిబిరంలో దూడలు, పెద్ద పశువులలో నట్టాల నివారణ, గొర్రెలలో, మేకలలో డి వార్మింగ్, పశువులలో గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించి జాగ్రత్తలను తెలిపారు. ఎప్పటికప్పుడు స్థానిక పశువుల ఆసుపత్రిలో వైద్య చికిత్సలందిస్తే చక్కటి ఆరోగ్యాన్ని పశువులు పొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, పురుషోత్తమ నాయుడు, ప్రసాద్, చక్రయ్య పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యమేల ?

విశాలాంధ్ర-చిలమత్తూర్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు సోమవారం స్థానిక ఎండీఓ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. గణతంత్ర దినోత్సవం రోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ తప్పక చేయల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుందని అన్నారు. అయితే కార్యదర్శి అందర్ని మండల కేంద్రంలో పాల్గొనమనడం దేనికి సంకేతం అన్నారు. గ్రామ సచివాలయులు (ప్రభుత్వ కార్యాలయాల) వద్ద జాతీయ జెండా ఎగరవేయాలని ఇది సున్నిత అంశం అని అన్నారు. అదికారుల తీరును జరిగిన నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నామని అన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు హరి, ప్రసాద్, లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షులు ఎం.నరసింహా మూర్తి. స్వాతి, రాజు, స్టేట్ ఎగ్జిగిటివ్ బి.హసీనా, నాగమణి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 28, జనవరి 2025

సేవా పురస్కారం అందుకున్న ఉద్యోగులకు సత్కారం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్నటువంటి రికార్డు అసిస్టెంట్ రమేష్ బాబు, ఇదే పాఠశాలకె సీఆర్పీగా పని చేస్తున్న, అరుణమ్మకు ఆదివారం పుట్టపర్తిలో జరిగినటువంటి గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారం అందుకున్న సందర్భంగా వారికి సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ప్ప ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉద్యోగులు కలసి సేవా పుష్కర గ్రహీతలకు ఘనంగా సన్మానం చేశారు, వారు సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగులుగా మంచి ప్రతిభను కనబరిచినందున మమ్ములను గుర్తించి గణతంత్ర దినోత్సవం రోజున ఉద్యోగులుగా సేవ పరిష్కారం అందించడం మాకు మరింత బాధ్యత పెంచిందని అలాగే పాఠశాలలో పనిచేసినప్పుడు అందరూ కలిసికట్టుగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నందున గుర్తింపు వచ్చిందని వారు తెలిపారు. సన్మాన గ్రహీతలను ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి యొక్క సేవ నీరతిని కొనియాడుతూ ఇంకా మంచి అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు,

టీడీపీ పునర్జన్మకు మొదటి అడుగు యువగళం

విశాలాంధ్ర-గుంతకల్లు: యువ నాయకుడు నారా లోకేష్ టీడీపీ పునర్జన్మకు మొదటి అడుగు యువ కులం పాదయాత్ర నేటితో రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బండారు ఆనంద్ మాట్లాడుతూ స్వేచ్ఛ ఆంధ్రకు తొలిమెట్టు ఇవ్వగలం అరాచక పాలనపై పోరాట రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక ఘట్టం నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీలను నియోజకవర్గాలు 256 రోజులు 70 బహిరంగ సభలో 155 ముఖాముఖి సమావేశాలు 12 ప్రత్యేక కార్యక్రమాలు ఎనిమిది రచ్చబండ కార్యక్రమం 312 కిలోమీటర్లు ప్రతి అడుగులో ఆటంకం సృష్టించిన ఎక్కడ తగ్గకుండా సృష్టించిన ప్రతి సమస్యను సవాలుగా స్వీకరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ కృషి ఎనలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, లక్ష్మీనారాయణ, సీనా, ముఖ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం మార్కెట్ యార్డ్‌లో సోమవారం ఏడిఏ వెంకట రాముడు, ఏవో ముస్తక్ అహ్మద్ ఆధ్వర్యంలో కంది కొనుగోలుప్రారంభ కేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామిడి టీడీపీ మండల ఇంచార్జ్, యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడు బద్రివలి,పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, టీడీపీ నాయకులు, రైతులతో కలిసి కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వంలో కందుల కొనుగోళ్లు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రమేష్ బాబుకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ఎస్కే రిక్రియేషన్ క్లబ్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన వడ్డే రమేష్ బాబును సోమవారం స్థానిక ఎస్ కే రిక్రియేషన్ క్లబ్ లో క్లబ్ సభ్యులు , ఇతర మిత్రులు ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం ఎస్.కె రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వడ్డే రమేష్ బాబును సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వంశీకృష్ణ, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, మిత్రులు ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగుల ప్రశంస పత్రాల అందుకున్న వారికి అభినందనలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకొని తమ తోటి అధికారులకు సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన ముదిగుబ్బ పంచాయతీ గ్రేడ్ 1 అధికారి మంజులాదేవి,తాసిల్దార్ కార్యాలయంలో ఏ ఎస్ ఓ గా విధులు నిర్వహిస్తున్న మాదినేని చంద్రశేఖర్ , అలాగే ముదిగుబ్బ అర్బన్ పిఎస్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నరేష్‌కు , తెలుగుదేశం పార్టీ ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షనీయం

విశాలాంధ్ర-గుడిబండ: దళిత జాతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల జమ్మలబండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తిసంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి ప్రయోజనం,ప్రగతి కోసం తన జీవితాన్ని అంకితం చేసి అనేక పోరాటాలను చేసి ఆటుపోటులను అధిగమించి జాతికి అవసరమైన ఫలాలను అందించిన మాదిగల గుండె చప్పుడు దళితుల అభివృద్ధే తన లక్ష్యంగా నిరంతరం ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన కులాల కోసం శ్రమించిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ దక్కడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.

విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర-కూడేరు: ఎం ఆర్ పి ఎస్.వ్యవ స్థాపక.అధ్యక్షులు.మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడముతో మండల కేంద్రంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈసందర్భంగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగజాతి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం విద్యా,ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయంపై 30 ఏళ్ల పాటు ఎక్కడ రాజీ పడకుండ, అధైర్య పడకుండా పాలకవర్గాలు ప్రభుత్వాల ఉద్యమాన్ని అనిచి వేయాలని ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేసినప్పటికీ,సుదీర్ఘకాలంగ అలుపెరగని పోరాట ఉద్యమాలు నడిపి మాదిగ జాతిని విజయతీరాలకు చేర్చిన ఏకైక నాయకుడుగా అభివర్ణించారు. మనభారతదేశ చరిత్రలో మంద కృష్ణమాదిగ సమాజంలో అణగారిన వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన మంద కృష్ణ మాదిగదే అని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలఈశ్వరయ్య, వీహెచ్పీఎస్ మహిళ నాయకురాలు లక్ష్మీదేవి, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, కార్యదర్శి బోయ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుండి కందులు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: కందుల కొనుగోలుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు సడలించి తక్షణమే రైతుల నుంచి కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన ఉరవకొండ మార్కెట్ యార్డులో అధికారులు క్వింటాల్ ధర 7550 రూపాయలకు కొనుగోలు చేస్తామని కేంద్రాన్ని ప్రారంభిం చారని అయితే ప్రభుత్వం విధించిన నిబంధనలు మేరకు ఒక రైతు నుంచి ఒక్క క్వింటాల్ కందులను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేక పోయిందని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పెద్ద ఎత్తున రైతులు మార్కెట్ యార్డ్‌కు కందులు తీసుకొని వచ్చారని అయితే తేమ శాతం 12 లోపే ఉండాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టిందని రైతులు నెలరోజులుగా కందులను ఎండబెట్టినప్పటికీ తేమ శాతం 15 వస్తుందని దీనివల కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన కందులను రైతులు వెనక్కి తీసుకొని వెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నిబంధనలు సడలించాలని తేమ శాతం 15 ఉన్నప్పటికీ కూడా కందులను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. అలాగే రైతు పండించిన పంటను మొత్తం కూడా కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరవకొండ డివిజన్లో దాదాపుగా 38 వేల హెక్టార్లులో కంది పంట సాగు అయిందని 50వేల మెట్రిక్ టన్నుల దిగబడి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే అనేకమంది రైతులు వివిధ ప్రాంతాలకు వెళ్లి కంది పంటను తక్కువ ధరకు అమ్ముకోవడం జరిగిందని ప్రభుత్వం నెలరోజులు ముందే నిబంధనలను సడలించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఉంటే రైతులకు న్యాయం జరిగేదన్నారు.

ఆదాయం అధికం.. సౌకర్యాలు శూన్యం

విశాలాంధ్ర-శింగనమల: వెలసిన మహిమాన్వితుడు హిందూ ముస్లింల ఆరాధ్య దైవం మసూద్ స్వామి దర్గాకు ఆదాయం అధికంగా ఉన్ననూ సౌకర్యాలు మాత్రం శూన్యం శింగనమలలో మసూద్ స్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో దర్గాకు వచ్చి స్వామిని దర్శించుకుంటారు, భక్తాదులకు నీటి సౌకర్యం కల్పించుటలో దర్గా ముజావర్లు వైఫల్యం చెందారని, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా పవిత్రమైన దర్గాలో ముజావర్లు స్మశాన వాటికను తలపించే విధంగా ముజావర్ల సమాధులన్నీ దర్గాలోనే కనిపించడం భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు, స్వామివారికి ఆదాయం అధికంగానే ఉన్నానూ సౌకర్యాలు మాత్రం శూన్యమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దర్గాలో ఉన్న కొళాయిలకు నీళ్లు రాకపోవడంతో భక్తులు అష్ట కష్టాలు పడాల్సి వస్తోందని, తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని భక్తాదులు కోరుతున్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించి.. రోడ్డు ప్రమాదాలు అరికడదాం

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు అరికడదామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు-2025 పురస్కరించుకుని సోమవారం అనంపురం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ, ఆర్టీఏ విభాగాలు సంయుక్త నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ , అనంతపురం డిటిసి వీరరాజులతో కలసి జిల్లా ఎస్పీ ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు రోడ్డు భద్రతపై అవగాహన చేస్తూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు-2025 లను జిల్లాలో ఈనెల 16 నుండీ ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ లో సంబంధిత విభాగాలు అన్నీ కలిసి మళ్లీ సందర్శించి లోపాలు సర్దుబాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఎట్టి పరిస్థితులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను, చిన్నపిల్లలను ఎక్కించుకోరాదని తెలిపారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడప రాదని అన్నారు.ఈ ర్యాలీ కే.ఎస్.ఆర్ కళాశాల నుండీ క్లాక్ టవర్ వరకు కొనసాగింది. రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని నినాదాలు చేశారు. క్లాక్ టవర్ దగ్గర మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలు పాటించి ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొన్న పోలీసులు, ఆర్టీఏ సిబ్బందితో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పురంలో వాకథాన్

విశాలాంధ్ర-అనంతపురం : జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వరకు జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం వాకథాన్ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాకథాన్ నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమై టవర్ క్లాక్ వరకు కొనసాగింది. టవర్ క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్ లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు టూ-వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ఎంతో ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవసరంపై ప్రాముఖ్యతను చెబుతూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు బి. సురేష్ నాయుడు, ఎస్. రమేష్ మరియు ఈ క్రింది మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు (ఎంవీఐలు) డి. శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి.లహరి, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన యానిమేటర్లను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో ఐకెపి యానిమేటర్లను కోర్టు ఉత్తర్వుల మేరకు విధులకు తీసుకోవాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేషులు సోమవారం కలెక్టరేట్ ముందు సామూహిక దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న యానిమేటర్లను కూడా తొలగించి అధికార పార్టీకి చెందిన వారిని విధుల్లోకి తీసుకోవడం దుర్మార్గమన్నారు. తొలగించిన యానిమేటర్లను విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సర్ఫ్ సీఈఓ నుంచి ప్రాజెక్టు డైరెక్టర్ వరకు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నూతనంగా యానిమేటర్లుగా బాధ్యతలు స్వీకరించిన వారితో సంఘం సభ్యుల వద్దకు వెళ్లి ఇతర పనుల పేరు చెప్పి మమ్మల్ని తొలగించినట్లు సంతకాలు చేయించుకున్నారని వాపోయారు. ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న చిరుద్యోగులపై కక్షగట్టడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం తొలగించిన యానిమేటర్లను విధుల్లోకి తీసుకోకపోతే డిమాండ్ చేశారు. నల్లమాడ మండలంలో తొలగించిన యానిమేటర్లకు సంబంధించిన ఒక నెల వేతనం టీడీపీ సభ్యత్వాలకు ఉపయోగించడం దుర్మార్గమన్నారు. అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కయి చిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. బ్యాళ్ళ అంజి, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: ఈరోజు గుంతకల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు పారిశుద్ధ సమస్యలు పరిష్కరించాలి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రోజురోజుకు పట్టణం విస్తీర్ణం పెరుగుతుంది కానీ కార్మికులు సంఖ్య మాత్రం దగ్గుతూ వస్తుంది గతంలో క్లబ్ ఆటోల ద్వారా పారిశుద్ధ కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరించేవారు మరి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్లబ్ ఆటోలను రద్దు చేయడం కార్మిక సంఖ్యను పెంచకపోవడంతో పట్టణంలో అనేక కాలనీలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని కావున తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పలు కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజలకు మెరుగైన పారిశుద్ధాన్ని అందించాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్ర, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, శేష ,సూరి ,రాము, ఓబ్లేస్, నాగార్జున, దాసరి శివయ్య, వీరన్న, రాజు, నాగరాజు ,రియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

విశాలాంధ్ర-తాడిపత్రి: బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బిజెపి నూతన రూరల్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన బివి. శేషానంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సజ్జలదిన్నె గ్రామంలో బిజెపి రూరల్ శాఖ ఆధ్వర్యంలో బిజెపి రూరల్ మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగంరెడ్డి అంకాల రెడ్డి, సింగరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. అనంతరం మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించి, బిజెపి పార్టీ రూరల్ మండల అధ్యక్షునిగా బివి. శేషానంద రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బివి. శేషానంద రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయిలో మండల స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తానన్నారు. అలాగే బిజెపి పార్టీ కార్యకర్తల సమస్యలపై తాను ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తల సమస్యలను బిజెపి పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రంగనాథ్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఏఈకి సన్మానం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రమణయ్య ను సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయం నందు కూడేరు సర్పంచ్ మీనుగా లలితమ్మ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేగవంతముగా పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సమయంలో పనులను వేగవం తంగా చేయడం హర్షించదగ్గ విషయమని, ఇలా కష్టపడి పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉత్తమ సేవా అవార్డులు అందుకుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సర్పంచ్ లలితమ్మ,ఆర్ జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేశులు, నారాయణస్వామి, బొమ్మయ్య,శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, ఎడమల ధనుంజయ,అంకె భీమన్న, గంటముక్కల రమేష్, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, కూడేరు ఫీల్డ్ అసిస్టెంట్ కదిరెప్ప గారి ఓంకార్,కాంట్రాక్టర్ రామచంద్రాపురం వెంకటప్ప, టీడీపీ మహిళా నాయకురాలు ముద్దలాపురం శకుంతలమ్మ, ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు, నారాయణపురం సర్పంచ్ హనుమంత్ రెడ్డి, జల్లిపల్లి మాజీ సర్పంచ్ కురుబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు కలిసిన కొర్రకోడు బిజెపి నాయకులు

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం బిజెపి జిల్లా కిషన్ మోర్చా నాయకులు సోమవారం బిజెపి నూతన అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌ను మర్యాదపూర్వకముగా కలిసి అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ కూడేరు మండలం గ్రామపంచాయతీ కడదరకుంట గ్రామానికి చెందిన బిసి కురుబ సమాజానికి చెందిన వ్యక్తి కొనకొండ్ల రాజేష్‌కు జిల్లా అధ్యక్షుని బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర బిజెపి నాయకులకు జిల్లా బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. బిజెపి జాతీయ పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఉన్నతమైన స్థానాలు కల్పిస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిసాన్ మోర్చాకార్యదర్శి రామాంజనేయులు బిజెపి ఎస్సీ మోర్చా కూడేరు మండల కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : వెలుగు సంస్థలో పనిచేస్తున్న బీఓఏలకు బకాయి వేతనాలు చెల్లించాలి, అక్రమ రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలని వీఓఎల తరపున సిఐటీయు జిల్లా అధ్యక్షురాలు నాగమణి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. నెలవారీ జీతాలు లేక విఓఎలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎప్పుడు జీతాలు వస్తాయో? తెలియని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారీ వీఓఏలపై రాజకీయ వేధింపులు మొదలై అక్రమ పద్ధతిలో తొలగిస్తున్నారని అన్నారు. దీనివల్ల ఉద్యోగ భద్రత కొరవడుతోం దన్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో కీలకంగా ఉన్నారని అన్నారు. అనంతరం తహసిల్దార్ మునివేలుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటీయు నాయకులు ఓబులేషు, యానిమేటర్లు శీన, సునీత, వీరేష్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం ఆమిద్యాల, మోపిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ తయారు చేసిన ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ను సోమవారం రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్రా కేశన్న చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశన్న మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులు కన్న కలలను విద్యార్థులు సహకారం చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో అత్యధికంగా మార్కులు తీసుకొచ్చిన విద్యార్థులకు తన కుమారుడు డాక్టర్ నర్రా చైతన్య జ్ఞాపకార్థం 10116 రూపాయలు, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి 5116 రూపాయలు నగదు బహుమతిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా మోడల్ పేపర్ బుక్లెట్లను అందించడమే కాకుండా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగుదు బహుమతిని అందిస్తానని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్రా కేశన్న ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మోపిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాలే నాయక్, ఆమిద్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. సోమవారం గ్రామంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు గర్భవతులకు బాలింతలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు.

డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని బసవతారక రామారావు కాలనీలో డ్రైనేజీ నీరు పోవుటకు గల స్థలములో స్థలదారులు అడ్డు కట్ట వేయడంతో డ్రైనేజ్ నీరు నిల్వ ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానికులు తెలపడంతో అక్కడికి వెళ్లి పరిశీలించిన టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు,డ్రైనేజ్ నీరు వెళుటకు తాత్కాలిక పనులను వెంటనే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్‌కి మున్సిపల్ ఇంజనీర్ పవన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు ,స్థాని క నాయకులు బిటి ఆర్ కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త హరినాథ్ మృతికి నివాళి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం మంగళమడక గ్రామం నివాసి టిడిపి కార్యకర్త హరినాథ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే సోమవారం హరినాథ్ అంత్యక్రియలకు టిడిపి నాయకులు కర్ణం ప్రభాకర్ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ హాజరై ఘన నివాళులు అర్పించారు. మృతుని తండ్రి మాజీ సర్పంచ్ కేశవయ్యను ఓదార్చి హరినాథ్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు సినీ రంగంలో ఇటు రాజకీయంలో రంగ ప్రవేశం చేసి విభిన్న పాత్రలలో రాణిస్తూ ముందుకెళ్తున్న బాలయ్య బాబుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ అవార్డు ఇవ్వడం హర్షనీయదగ్గ విషయం అంటూ కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. బాణ సంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాజీ, అంజినప్ప, నందీష్, ఆంజనేయులు, ముద్దన్న, రఫీక్, ఖలీమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శివ దీక్షాపరులకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న పాత శివాలయం శ్రీ పార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి శివ దీక్ష పరులకు మధ్యాహ్న బిక్ష తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు శివరాత్రి పండుగ ముగిసే వరకు ఈ ఏర్పాటు నిరాటంకంగా కొనసాగుతుందని గురు స్వామి బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు మాల ధారణ భక్తులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.